ప్రభుత్వ పాఠశాలలు పునర్‌ప్రారంభం

నకిరేకల్: వేసవి సెలవుల తర్వాత విద్యార్థులు బడిబాట పట్టారు. సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులు తరగతి గదిలోకి రంగుల గాలి బుడగలు, మామిడి తోరణాలు, పువ్వులు, నూతన పుస్తకాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. ఎం.నాగయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 13 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.5	24.2
సూర్యాపేట	41.1	32.1
యాదాద్రిభువనగిరి	41.7	30.1

ప్రతి ఒక్కరం ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యం

- కేసీఆర్ నాయకత్వాన్ని మళ్లీ బలపర్చాలి
- 2కేరన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ప్రతి ఒక్కరం ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ కార్యక్రమానికి బెలూన్ వదిలి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం క్లాక్ టవర్ దగ్గర జరిగిన సమావేశంలో గుత్తా మాట్లాడుతూ నేటి రోజుల్లో వ్యాయామం ,ఆహారపు అలవాట్లు , జీవన



ప్రమాణాలు కూడా మారిపోయాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో ఎంతో మంది యువకులు గుండె సంబంధిత సమస్యలతో మరణిస్తున్నారన్నారని, ప్రతి రోజు వ్యాయమం, యోగ, వాకింగ్ ,లలో ఏదైనా ఒక్కటి తప్పకుండా చేయాలని సూచించారు. నల్గొండ జిల్లా కేంద్రం అభివృద్ధికి 1000 కోట్లకు పైగా నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించారని చెప్పారు. అత్యధికంగా మెడికల్ కాలేజీలు ఉన్న ఏకైక రాష్ట్రము మన తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని ఆయన గర్వంగా చెప్పారు. ఇంత గొప్పగా రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని రానున్న ఎన్నికల్లో మళ్ళీ బలపర్చలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, జిల్లా ఎస్పీ అపూర్వ రావు, అడిషనల్ కలెక్టర్ లు, భాస్కరరావు, కుషఉ గుప్తా , మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి ,కౌన్సిలర్లు ,బీఆర్ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు తెలియకుండానే దశాబ్ది ఉత్సవాల చెరువుల పండుగ ముగింపు

- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- పాల్గొనని ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవగాహన కల్పించేవారు కరువు

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న నిర్వహించిన చెరువుల పండుగ, సాంస్కృతిక హేల, కట్టలపై భోజనాల కార్యక్రమాన్ని నాంపల్లి మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు తెలియకుండానే, ప్రచారం లేకుండానే ముగించేశారు. మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా మూడు గ్రామ పంచాయతీలకు కలిపి ఒకచోట 11 గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామంలోని చెరువులో చెరువుల పండుగ నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పెద్దాపురం, నాంపల్లి గ్రామాలను కలిపి పెద్దాపురం చెరువును ఎంపిక చేసి రూ.1.10లక్షలుపెద్దాపురం గ్రామపంచాయతీకి అందజేశారు.కానీ నాంపల్లి మండలకేంద్రం నుండి ఈ చెరువుల పండుగ కార్యక్రమానికి ఏ ఒక్క ప్రజాప్రతినిధి గాని, ఇతర ఏ ఒక్క వ్యక్తి గాని హాజరు కాలేదు.గానుగుపల్లి, జాన్‌తండా, రామదాస్‌తండా, నర్సింహులగూడెం గ్రామాలకు గానుగుపల్లి చెరువుని ఎంపిక చేసి 75 వేల రూపాయలు కేటాయించి అక్కడ కార్యక్రమం నిర్వహిస్తే మిగతా మూడు గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు కానీ, ప్రజలు ఒక్క వ్యక్తి కూడా హాజరు కాలేదు.రేవల్లి, తుమ్మలపల్లి, మెల్లవాయి గ్రామాలకు కలిపి రేవల్లి చెరువులో లక్ష రూపాయలు, సుంకిశాల, ఫకీర్ పురం, బండ తిమ్మాపురం గ్రామాలకు కలిపి సుంకిశాల చెరువులో 65 వేల రూపాయలు, తుంగపహాడ్, టీపీ గౌరారం గ్రామాలకు తుంగపాడు చెరువులో 60 వేల రూపాయలు కేటాయించారు. తిరుమలగిరి, మల్లపురాజుపల్లి, కేతపల్లి గ్రామాలకు కలిపి తిరుమలగిరి చెరువులో 85 వేల రూపాయలు, మహమదాపురం, గట్ల మల్లేపల్లి గ్రామాలకు కలిపి మహ్మదాపురం చెరువులో 60 వేల రూపాయలు, ముష్టిపల్లి, రాజ్యా తండా, రేఖ్యా తండా, దేవత్ పల్లి గ్రామాలకు కలిపి ముష్టిపల్లి చెరువులో 85 వేలు రూపాయలు కేటాయించారు. నేరేళ్లపల్లి, దామెర గ్రామాలను కలిపి నేరేళ్లపల్లి చెరువులో 95 వేల రూపాయలతో, పసునూరు, నామ నాయక్ తండ, చల్లవానికుంట గ్రామాలను కలిపి పసునూరు చెరువులో లక్ష పదివేల రూపాయలు, స్వాములవారిలింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపహాడ్ గ్రామాలను కలిపి స్వాములవారిలింగోటం గ్రామ చెరువులో ఒక లక్ష రూపాయలు కేటాయించి చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపిక చేసిన 11 గ్రామాలలో ఒక స్వాములవారిలింగోటం మినహా 10 గ్రామాలలో ఆ గ్రామానికి కేటాయించిన ఇతర గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు ఎవరూ లేకుండానే నామమాత్రంగా కార్యక్రమాలు నిర్వహించి మమ అనిపించారు.మూడు గ్రామాలకు సంబంధించి ఒక గ్రామంలో చెరువు పండుగ కార్యక్రమం నిర్వహిస్తుండగా కార్యక్రమం జరిగే గ్రామానికి సంబంధించిన సర్పంచ్‌కే అన్ని బాధ్యతలు అప్పగించడంతో మిగతా గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రక్క గ్రామానికి వెళ్లడానికి ఆసక్తి చూపించకపోవడం ఆ పండుగ కార్యక్రమాలలో పాల్గొనక పోవడం జరిగిందని పలువురు ప్రజా ప్రతినిధులు బహిరంగంగానే చెబుతున్నారు. చెరువుల పండుగ జరిగే గ్రామానికి ఇతర గ్రామాల నుంచి వెళ్లాలని ప్రజలకు చెప్పినవారు లేరు.. ప్రజలను తీసుకెళ్లినవారు లేరు.కేవలం ఏ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారో అదే గ్రామ ప్రజాప్రతినిధులు, కొంతమంది పార్టీ కార్యకర్తలు, వివిధ శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగుల తోనే కార్యక్రమం చేశారు.ఇదిలా ఉండగా మండలవ్యాప్తంగా చెరువుల పండుగ కార్యక్రమానికి 11 లక్షల రూపాయలు ఖర్చు చేశామని అధికారులు చెబుతున్నారు.ఇదిలా ఉండగా అనుకున్న విధంగా అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనక పోయినప్పటికీ కొంతమంది సర్పంచులు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు సరిపోక మేము సొంతంగా కొంత సొమ్ము ఖర్చు పెట్టుకున్నామని చెప్పడం ఆశ్చర్యపరుస్తున్నది.మొత్తం మండల వ్యాప్తంగా 32 గ్రామాలు ఉండగా 11 గ్రామాలలోనే చెరువుల పండుగ కార్యక్రమం చేయడం పట్ల మిగతా 21 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధుల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఆ గ్రామ ప్రజాప్రతినిచే అదే గ్రామంలో చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహిస్తే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో మిషన్ కాకతీయ పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో కుంటలు చెరువులను బలోపేతం చేసి నీటి సామర్థ్యం పెరగడానికి చర్యలు తీసుకొని అభివృద్ధి చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దశాబ్ది ఉత్సవాల ద్వారా ప్రజలకు గుర్తు చేసే ఉద్దేశంతో చేపట్టిన చెరువుల పండుగ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారిపోతుంది. ప్రజలను భాగస్వాములను చేసి అన్ని గ్రామాల్లో నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే బాగుండేదని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

యువతకు భవిత



- 2కే రన్‌ను ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెచ్చిన తెలంగాణ ఫలితాలను కొత్తతరం ఎంజాయ్ చేయాలని, ఫలితాలను అందిపుచ్చుకుని యువతీ యువకులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన టూ 2కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.కొత్త బస్టాండ్ నుండి సద్దులచెరువు ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన 2కే రన్‌లో పెద్దఎత్తున యువతీ యువకులు,అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించిన తర్వాత కేసీఆర్ సర్కారు యువత బాగుకు, వారి సంక్షేమం కోసం తపిస్తున్నదన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా ప్రైవేట్‌లో ముఖ్యంగా ఐటీ రంగంలో అవకాశాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు.2014కు ముందుతో పోల్చితే గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు మెరుగయ్యాయని తెలిపారు..సంక్షేమం కోసమే సంవత్సరానికి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే, ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాకపోతే,మెడికల్ కాలేజీలు రాకపోయేవని తెలిపారు.వచ్చిన మెడికల్ కాలేజీలతో ఎంతో మంది యువత వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇవన్నీ మరి రాష్ట్ర ఏర్పాటు వల్లే సాధ్యమైందన్నారు. యువతీ యువకులు ప్రభుత్వం అందించే తోడ్పాటు ను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావ్,ఎస్పీ రాజేంద్రప్రసాద్,అడిషనల్ కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, గ్రంథాలయచైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేసిన బస్సు సెల్టర్ ను వెంటనే పునఃనిర్మించాలి



నల్లగొండ: కట్టంగూరు మండల పరిధిలోని చెర్వుఅన్నారం గ్రామ స్టేజిపై ఉన్న బస్సు సెల్టర్ ను కూల్చి వేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. ఈ బస్సు సెల్టర్ ను 2015 సంవత్సరంలో చెర్వుఅన్నారం గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు నంద్యాల ఎల్లారెడ్డి, పిచ్చమ్మ గారల జ్ఞాపకార్థం నల్లగొండ మాజీ శాసన సభ్యులు నంద్యాల నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు నిర్మాణం చేశారని పేర్కొన్నారు. ఈ బస్సు సెల్టరు 10 గ్రామాల ప్రజలకు,జాతీయ రహదారిపై వెళ్లే వారికి నీడనిస్తుందని పేర్కొన్నారు.బస్సు సెల్టర్ కూల్చిన వారిచే పున:నిర్మాణం చేయించాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

నేడు మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహణ

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేటకలెక్టరేట్ : మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నేడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకట్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 13న జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించ "నున్నట్లు, సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రిగారి క్యాంప్ ఆఫీస్ పక్కనగల, పాత వ్యవసాయ మార్కెట్ ప్రదేశం నందు, తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరిలో శుభమస్తు ఫంక్షన్‌హాల్ నందు, కోదాడ నియోజకవర్గంలో ఆర్‌వీబీ ఫంక్షన్‌హాల్ నందు, అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్మీనర్సింహా ఫంక్షన్‌హాల్ నందు ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు, మహిళా ఉద్యోగులు 100శాతం హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ -భువనగిరిరూరల్

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమాన్ని కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. సోమవారం కలెక్టరేట్ కు హైదరాబాద్ ఈసీఐ నుండి వచ్చిన 15 మంది ఇంజనీర్ల బృందం ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమం నిర్వహించగా, కలెక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.1014 బ్యాలెట్ యూనిట్లు, 793 కంట్రోల్ యూనిట్లు, 856 వీవీపాట్స్ మొత్తము 2663 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు సోమవారం నుండి శనివారం వరకు వారం రోజులపాటు ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ పార్టీ ప్రతినిధి బట్టు రామచంద్రయ్య, వైఎస్ఆర్పీపి పార్టీ ప్రతినిధి అతహర్, తహసిల్దారులు, జిల్లా ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథలో కార్మికులకు కనీస వేతనం, పిఆర్సి అమలు, బకాయి వేతనాల చెల్లింపులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో 15 వేలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఉన్నారని, పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ స్కీంలో పనిచేసిన కార్మికులను మిషన్ భగీరథ పథకంలో విలీనం చేశారని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులకు ఇచ్చిన వేతనం మిషన్ భగీరథ కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి భద్రత, కనీస వేతనాలు, పిఆర్సి అమలు, పిఎఫ్, పిఎస్ఐ, బోనస్ వంటి చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని ఆరోపించారు. కార్మికులను రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 21 వేలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 5వ తేదీలోపు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల అశోక్, జిల్లా కోశాధికారి కర్నాటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు విస్తరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా అందే విధంగా మరింత విస్తరించే విధంగా కృషి చేయాలని విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు,హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన చీకూరి లీలావతి అన్నారు.సోమవారం హైదరాబాదులోని బోరబండలో కీర్తిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు ప్రస్తుతం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను అభినందించార ముఖ్యంగా పేదలను మహిళలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలను మరింత విస్తరింప చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి, ఏబీవీ ఫౌండేషన్ కార్యదర్శి కావ్య కిషన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ మామిడి భీమిరెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ విన్నపం పోరాటం సమస్త అధ్యక్షురాలు కల్పన, డాక్టర్ శ్రీదేవి, ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ జ్యోతియాదవ్, స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అధ్యక్షురాలు జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- నాయకులు గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశ్, ఎంపీటీసీ సి రెహాన్, ఎండీ అక్రం.
- ఎస్సై లక్ష్మయ్యకు వినతిపత్రం అందజేత

రామన్నపేట: మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను ఉద్దేశపూర్వకంగా భూషణ్ చేసిన దుండగులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఎంపీటీసీ ఎండి రెహాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేష్, ఎండీ అక్రం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎస్సై లక్ష్మయ్య కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 11న కొంతమంది దుండగులు వేముల వీరేషానికి పెరుగుతున్న ప్రజా ఆదరణను అభిమానాన్ని చూసి ఓర్వలేక ఫ్లెక్సీలను చింపి వేశారన్నారు. పోలీసుల సి.సి టీవీ నిఘా ఉన్న కూడా లెక్కచేయకుండా ఫ్లెక్సీలను చింపి వేయడం దారుణం అన్నారు. మమ్ములను ఎవరు ఏమీ చేయలేరు అనే దురాహంకారంతో కొంతమంది దుండగులు ఈ పనికి తెగబడడం హేమమైన చర్య అని వారన్నారు. వారు గతంలో కూడా ఇలాగే ఫ్లెక్సీలను చించారన్నారు. దిని వెనుక ఎవరున్నారో ప్రజలు గమనిస్తున్నారు. పతనం ప్రారంభమైనప్పుడు ఇలాంటి చర్యలకే పాల్పడతారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక వీరేశం ఎదుగుదలను ఓర్వలేక ఈలాంటి దుర్మార్గ, గుండా, రౌడీయిజం రాజకీయాల చేసే వారిని ప్రజలు గమనిస్తున్నారు. వీరేశం అభిమానులు సహనం పాటిస్తూ రాబోయే రోజులలో ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గోలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, వైద్యం సాయి, అజర్, సాల్వేరు ప్రవీణ్, కేశవదాసు ఉదయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



బస్టాండ్‌ను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- కట్టంగూర్

జూన్ 12 బీ మండలంలోని ఐటిపాముల జాతీయ రహదారి శివారులో చెరువుఅన్నారం రోడ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం దాతల సహకారంతో నిర్మించిన బస్టాండ్ ను కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు మాట్లాడుతూ ఐటి పాముల శివారులోని 10 గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే బస్టాండ్ ను అక్రమంగా కూల్చి వేశారని బస్టాండ్ పక్కన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు హోటల్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే స్థానిక మాజీ ఎంపీటీసీ పబ్బు వెంకన్న సహకారంతో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేశారని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని బస్టాండ్‌ను ఆయనతోటే పునర్నించే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యులు ఇటుకుల సురేందర్, ఉట్కూరు యాదయ్య, గుడుగుంట్ల రామక్రిష్ణ, శాఖ సభ్యులు ఉట్కూరు శ్రీను,చిలుకూరు సైదులు ఉన్నారు.



ఆర్బి మోరె జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

నవతెలంగాణ- నల్లగొండ

ఆర్బి మోరె జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సోమవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ చేనేత చేతి వృత్తిదారుల సంఘం కన్వీనర్ గంజి మురళీధర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు బండా శ్రీశైలం ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూఆర్బి మోరె తొలుత బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమంలోను, ఆ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) నాయకుడు అని పేర్కొన్నారు. ఆయన బొంబాయిలో క్షేత్రస్థాయిలో పలు యూనియన్లు నిర్మించిన ట్రేడ్ యూనియన్ నాయకుడు ఈ దళిత కమ్యూనిస్టు స్వీయ చరిత్ర, జీవిత చరిత్ర బొంబాయి చరిత్ర రచనలో కులానికి, వర్గానికి మధ్య వారధి నిర్మిస్తుంది. వర్గ విమోచన కోసం, దళిత విముక్తి కోసం జరిగే ద్విముఖ పోరాటాల మధ్య ఉండే సంబంధాన్ని అదే విధంగా అవరోధాలను స్పష్టంగా వివరిస్తుంది. దళితునిగా, కమ్యూనిస్టుగా ఉండే వ్యక్తి సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అర్థంలో దళితునిగా, కమ్యూనిస్టుగా ఎలా ఉంటాడో ఈ పుస్తకం ప్రతిభావంతంగా తెలియజేస్తుందని తెలిపారు. ఈ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ నల్గొండ బ్రాంచ్ మేనేజర్ రఘువరణ్, యంవియన్ గ్రంథాలయం విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణకు సహకరించాలి

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు వాహనదారులు, గృహ సముదాయం కలవారు ప్రతి ఒక్కరు పూర్తి చేసే విధంగా సహకరించాలని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి కోరారు నార్కట్ పల్లి పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా ఆర్ అండ్ బి అధికారులు సూచించిన విధంగా రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న వ్యాపార సముదాయాలను, తొలగించాలని సూచించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డి, కన్నెబోయిన సైదులు,గున్ రెడ్డి లింగారెడ్డి, రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం పొల్లెపల్లిరాంనగర్ గ్రామానికి చెందిన 40మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అని అన్నారు.చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు మండలఅధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వింజమూరి రవి,బాదేపల్లి పులిరాజు, కొండల్‌నాయక్,గోవర్ధన్‌రెడ్డి,జోగయ్య,బొడ్డుపల్లి కృష్ణ, శిమర్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు



మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన ఎజెండాలోని అంశాలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రోస్‌చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆలగడప పీఏసీఎస్ చైర్మెన్ వలిశెట్టి రామకృష్ణ, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలోకి జీపీ కార్మికులు

- అదనపు కలెక్టర్, డీపీఓలకు సమ్మె నోటీసు
- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు - జీపీజేఏసీ హెచ్చరిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20 తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నట్లు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నల్గొండ జిల్లా చైర్మెన్ సిహెచ్. లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు , డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి లకు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల నేపథ్యంలో వాళ్ల కుటుంబ పోషణ భారమై అర్ధాకలతో అలమటించాల్సిన పరిస్థితులు దాపురించాయని ఆవేదన చెందారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా వెయ్యి రూపాయలు మాత్రమే వేతనం పెంచి కార్మికులను అవమానపరిచిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాలు అన్ని ఐక్యమై జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 20 తర్వాత ఎప్పుడైనా నిరవదిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

నూతన కమిటీ ఎన్నిక....

అనంతరం జరిగిన సమావేశంలో జేఏసీ జిల్లా నూతన కమిటీని 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ చైర్మెన్‌గా సిహెచ్. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పోతెపాక వినోద్ కుమార్, కన్వీనర్ గా కొండ వెంకటయ్య, కోకన్వీనర్స్ గా పి. సాంబయ్య, కే. వెంకటరెడ్డి, పొన్న అంజయ్య నూనె రామస్వామి కమిటీ సభ్యులుగా ఎన్. నరసింహ, ఏర్పుల సైదులు, జి. ఆశీర్వాదం, ఏ కోటయ్య, జానయ్య, కే. స్వప్న, వైష్ణవి, సర్వయ్య, రమేష్, రాములు, నాగరాజు, వర్రె నరసింహ, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎం. సైదులు, దానయ్య, పుల్లయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలో...ధిక్కారం

- గ్రామాల్లో అందని మిషన్ భగీరథ నీళ్లు
- అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- సమస్యలపై గళం విప్పిన నేతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల సమస్యలను పరిష్కరించే అధికార పార్టీ ప్రజాప్రతినిధులే సమస్యలపై గళం మొత్తారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లు ప్రజలకు అందకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావిస్తూ అధికారుల తీరుపై మండిపడ్డారు.తాగునీరు కష్టాలు తీర్చాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సమావేశంలోనే ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సమస్యలు పరిష్కరించే అధికార ప్రజా ప్రతినిధులే దిక్కర స్వరం వినిపించడంతో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం గరంగరంగా జరిగింది. జెడ్పీటీసీ, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు అల్టిమేట్ జారీ చేశారు. అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించే గ్రామాలలోనే తాగునీటి సమస్యలు ఈ విధంగా ఉంటే ప్రతిపక్షాలు, విపక్షాల ప్రజాప్రతినిధులు ఉన్న గ్రామాల పరిస్థితి ఏంటని ప్రశ్నించడం గ్రామాల్లో ఉన్న సమస్యలు అద్దం పడుతుంది.ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్నామని దశాబ్ది ఉత్సవాల్లో గొప్పలు చెప్పుకున్న అధికార పార్టీ నేతలు మండల సమావేశంలో గ్రామాల్లో తాగునీటికి కోసం ప్రజలు పడుతున్న కష్టాలను అధికారుల దృష్టికి తీసుకురావడం వెనుక గ్రామాల్లో సమస్యలు ఏ మేరకు ఉన్నాయో అర్థమవుతుంది.ప్రధానంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గ్రామాలలో నెలకొన్న సమస్యలను దాచిపెట్టి దశాబ్ది ఉత్సవాల్లో టీవీల ముందు గొప్పలు చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-దేవరకొండ

ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితోనే ముందుకు సాగాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ 2కె రన్‌ను ఆయన జెండా ఊపి బెలూన్ లను గాలిలో వదిలి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించకపోవడంతో క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ క్రీడాకారులతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహం అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, డీఎస్పీ నాగేశ్వరరావు, మారుపాకుల సురేష్‌గౌడ్,స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, వైస్‌చైర్మెన్ రహత్‌అలీ,రైతుబంధు మండలఅధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సర్వయ్య,రమావత్ దస్రు, సీఐ శంకర్‌గౌడ్,ఉమామహేష్, పొన్నబోయిన సైదులు, వేముల రాజు,జయప్రకాష్ నారాయణ, తౌఫిక్‌ఖాద్రీ,ఇలియస్, చిత్రం ప్రదీప్,బొడ్డుపల్లి కృష్ణ,పాత్లవత్ లక్ష్మణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి

నవతెలంగాణ-పెద్దవూర

జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ రాష్ట్రయువజన నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, పీసీసీ డిలిగేట్‌మెంబర్ కర్నాటి లింగారెడ్డి అన్నారు.సోమవారం హాలియా లోని ఐటీఐ కళాశాలలో జరిగిన కాంగ్రెస్ గిరిజన చైతన్య యాత్ర సన్నాహక సమావేశంలోపెద్దవూర మండల రిపోర్టర్‌ల సమావేశంలో మాట్లాడారు.రేపటినుండి ఈనెల 14వరకు కాంగ్రెస్ గిరిజన చైతన్యయాత్రప్రారంభ మవుతుందని తెలిపారు.ఈ యాత్రలో ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ యూత్ నాయకులు,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ సెల్ నాయకులు కాంగ్రెస్ గిరిజన జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి,కాంగ్రెస్ అనుముల మండలఅధ్యక్షులు కుందూరువెంకట్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పగడాలనాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించాలి

నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి అన్నారు. సోమవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో ఆ సంఘం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని చెప్పే పాలకులు వారిని ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు ఎరువులు పురుగుమందులు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్.వెంకటేశ్వర్లు, బి.సతీష్, వెంకట చారి, ఎ. నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాతంగి రవీందర్ గారి తండ్రి మాతంగి మైసయ్య (75) నిన్న అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్ నాయక్ గారు, ఉప సర్పంచ్ వీరమళ్ళ రాజు గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు బీమనపల్లి మల్లేష్ , జంపాల రామచంద్రు , గజ్జి అంజయ్య గౌడ్ , బీమనపల్లి సత్తయ్య , బీమనపల్లి జంగయ్య వెంకులు , బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ జెట్టి గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మిగిలిన సీట్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యా సంవత్సరం 2023 - 24 సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.tswries.co. inద్వారా ఈనెల 15వ తేదీలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కవి మిర్యాలకు పురస్కారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి కలెక్టరేట్ లో జరిగిన సాహిత్య దినోత్సవం - కవి సమ్మేళనంలో చిట్యాల పట్టణానికి చెందిన జర్నలిస్టు, కవి, రచయిత, మిర్యాల ప్రకాశ్ పురస్కారం అందుకున్నారు. జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువాతో కలెక్టర్ సన్మానించారు. రూ. 1,116 లు నగదు పురస్కారం అందుకున్నారు.



పింఛన్ పెంచాలని ధర్నా

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

వికలాంగుల ఆసరా పింఛన్లను 3016 నుండి 6 వేల రూపాయలకు పెంచాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం కాసిం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఆసరా పెన్షన్లు పెంచాలని డబుల్ బెడ్రూంలో 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగుల ఆసరా పెన్షన్ 3016 నుండి 6 వేల రూపాయల వరకు పెంచాలని, డబుల్ బెడ్ రూమ్ లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి, శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి నారపాక శేషగిరి, జాతీయ నాయకులు కర్ల విజయరావు, పిహెచ్పిఎస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కసిరెడ్డి చైతన్య రెడ్డి, యాదాద్రి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శోభ యాదాద్రి, జిల్లా అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వీరబోయిన సైదులు, జల్లా భాస్కర్, జిల్లా నాయకులు తుమ్మల లక్ష్మారెడ్డి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండల నాయకులు బొట్టు సైదులు, గఫార్, రామేశ్వరి, వాలి, లక్ష్మి మంగమ్మ, సరిత, నీలమ్మ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



2కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన టుకే రన్ ను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సిఐ రాఘవరావు, ఎస్ఐలు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతికి సంతాపం

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన భేతు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



బుచ్చిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చండూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో చండూర్ హై స్కూల్ లో పనిచేస్తున్న కవి రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని సాహిత్య దినోత్సవం -కవి సమ్మేళనం సందర్భంగా ఆదివారం నల్లగొండ లో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆత్మీయంగా ప్రశంసా పత్రం, శాలువాతో పాటు నగదు పురస్కారం అందజేశారు. బుచ్చిరెడ్డి ఈ సమావేశంలో కవితా పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుషుబ్బు గుప్తా , నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి భిక్షపతి , మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ రెగట్టె మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిని సన్మానించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పన్నాల రాఘవరెడ్డి, సర్పంచ్ పన్నాల రంగమ్మ దంపతులకు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జటంగి వెంకటనర్సయ్య, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, యానాల శ్రీనివాస్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, పాలెం వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు సిరిగిజ్యోతి, ఒంటెపాకప్రసాద్, యూత్‌నాయకులు ఆవుల వేణు, ఆదిమల్లమధు,మామిడికాయలనాగయ్య,పొట్టబత్తులవెంకటేశం పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఆర్థిక సంవత్సరం 2023 - 24కు సంబంధించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించుటకు అర్హులైన స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిడి సల్మా భాను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీలోపు రిజిస్టర్ చేయబడిన స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ లోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 13 జూన్ 2023

పేద విద్యార్థికి మంత్రి జగదీశ్‌రెడ్డి ఆపన్నహస్తం

నవతెలంగాణ-సూర్యాపేట



పేద విద్యార్థికి మంత్రి జగదీశ్‌రెడ్డి అండగా నిలిచారు.లండన్‌లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి అక్కడికి వెళ్ళడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించి సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అతనికి ఆర్థికసాయం అందజేశారు.పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ నజీర్ తండ్రి చిన్నప్పుడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.నజీర్ తల్లి ఇండ్లలో పనిచేస్తూ ఇద్దరు కొడుకులు, కూతురును చదివించుకుంది.తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పెద్ద కొడుకు నజీర్ ఇటీవల లండన్‌లో ఐసీయూ స్పెషలిస్ట్ గ్రేడ్-5 మేల్‌నర్స్‌గా ఉద్యోగం సాధించాడు.ఉద్యోగం సాధించడం సంతోషమే అయినా నజీర్‌కు లండన్‌కు వెళ్లే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం మంత్రిని కలిసి విన్నవించుకున్నాడు.నజీర్ ఉద్యోగ వివరాలను, కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్న మంత్రి తన చేతుల మీదుగా వెయ్యి ఫౌండ్‌లను(లక్షా రెండు వేల రూపాయలు) అందజేశారు.లండన్ పోలేనని నిస్పృహలో ఉన్న తనకు వెళ్లేందుకు రవాణా ఖర్చులతో పాటు అక్కడ ఉండేందుకు నెల రోజులపాటు సరిపడా ఆర్థికసాయం అందజేసిన మంత్రికి నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.



స్థానిక వనరులపై ప్రజాసంఘాల నాయకులకు అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

స్థానిక వనరులు, ప్రత్యేక నిధిపై ప్రజాసంఘాల నాయకులకు అవగాహన కలిగి ఉండాలని కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ ఎస్.ప్రేమ్‌కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ప్రజాసంఘాల నాయకులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాలు గ్రామాలలో బలోపేతమై ప్రభుత్వ పరంగా పొందే మానవ వనరులు అనగా భూమి మరియు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అణగారిన వర్గాలకు కేటాయించబడిన ప్రత్యేక నిధులపై పోరాడి సాధించుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రజా సమస్యలు తాగునీరు, విద్య, డ్రయినేజీ,వైద్యం, తదితర సమస్యల పరిష్కారం కోసం సంఘాలుగా ఏర్పడి కృషిచేసి సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గొడ్డలి నర్సన్న, మంగమ్మ,శ్రీను,గంగయ్య,సైదమ్మ,మల్లిక సంస్థ వాలంటీర్లు ధనమ్మ భద్రు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు రూ.లక్ష సాయం వర్తింపజేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

చేనేత కార్మికులకు రూ.లక్ష సాయం వర్తింపజేయాలని పద్మశాలి సంఘం మండల నాయకులు చెరుకుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ వస్త్రాలను నేసి అందిస్తున్న నేతన్న అనేక సమస్యలతో సతమతమవుతూ రెక్కాడితే డొక్కాడని స్థితిలో ఉన్నాడన్నారు.ఎంతో నైపుణ్యంతో అగ్గిపెట్టెలో ఇమిడే ఆరడుగుల చీరలు నేసిన చేనేత కళాకారుల జీవితాలు కన్నీళ్ళ కలోబోత అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానికి అనుగుణంగా యాంత్రికరణతో పాటు అనేక మార్పులు వస్తున్న తరుణంలో చేనేత కార్మికుల ఆకలి తీరడం లేదన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కులవృత్తి పని వారిలో సమానంగా గుర్తించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల సహాయం చేనేత కార్మికులకు వర్తింపజేసి ఆదుకోవాలని కోరారు.



136 కులవృత్తులకు రూ.లక్ష కాదు..రూ.10 లక్షలివ్వాలి

తిరుమలగిరి:తెలంగాణ రాష్ట్రంలో ఒక లక్ష ఆర్థికసాయం 14 కులవృత్తుల వారికి ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని,136 కులవృత్తుల వారికి రూ.10 లక్షలివ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు.సోమవారం తిరుమలగిరి పట్టణంలో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలు పోరాటాలు త్యాగాలు, ఆత్మబలిదానాలు చేసుకున్నది బడుగు బలహీన వర్గాలు మాత్రమేనన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలను ఒక భిక్షగాళ్లవలే ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తామనడం మంచి పద్ధతి కాదన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు, చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం, మంచె అంబాదాసు, మద్దూరు శేఖర్, ఎనగందుల రవి,వంగరి సోమకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సారథి ఆర్.ప్రవీణ్‌కుమార్

హుజూర్‌నగర్‌రూరల్ :బహుజన రాజ్యాధికార సారథి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అని బీఎస్పీ ఇన్‌చార్జి రాపోలు నవీన్ అన్నారు.సోమవారం బహుజన సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండమీది నర్సింహారావు మండల కన్వీనర్‌గా మట్టపల్లి ఆధ్వర్యంలో మాధవరాయినిగూడెం, మర్రిగూడెం, కరక్కాయలగూడెం, బూరుగడ్డ గోపాలపురం గ్రామంలో నిర్వహించినకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహనీయుల చరిత్ర గురించి అదేవిధంగా బహుజనుల ఆశాజ్యోతి, బహుజన రాజ్యాధికార సారథి, త్యాగశీలి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ త్యాగం గురించి వివరిస్తూ గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి నందిగామ గోవింద్, ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, అమరవరపు బీట్‌సెల్ వీరాంజనేయులు, కలకొండ వీరస్వామి, కొండ్రు హరీష్, బచ్చుల విజయ్, గద్దలసూరి నవీన్, చంటి, పండు, ప్రణయ, గోపి, శివ పాల్గొన్నారు.



ఘనంగా కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

కోదాడరూరల్:మండలపరిధిలోని యర్రవరం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి, సూరమంబదేవి దేవి, వనంఎల్లమ్మ, వనం మైసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం గ్రామ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కంఠమహేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. అంతకు ముందు ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను, ముఖ్యఅతిథులను ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కంఠ మహేశ్వర స్వామి దేవాలయ పరిరక్షణ సమితి రాష్ట అధ్యక్షులు, జైగౌడ సంఘం జాతీయ గౌరవ సలహాదారులు నారగోని శంకర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, బెల్లంకొండ బ్రహ్మం, గౌడసంఘంగ్రామ అధ్యక్షులు పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరరావుగౌడ్,లతీఫ్, గౌడ సంఘం నాయకులు, శివ మాలాధారులు పాల్గొన్నారు.

అర్హత లేని వారు ఆక్రమించుకున్న 'డబుల్' ఇండ్లను ఖాళీ చేయించాలి



• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మోతె

అర్హత లేని వారు ఆక్రమించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీ చేయించి వారిపై కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను ఆయన పూలమాలలేసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మోతె,రావిపహాడ్, అప్పన్నగూడెం, ఇవాళపురం, నాగయ్యగూడెం గ్రామాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల ఇవ్వకుండా వ్యవసాయ భూమి ఉన్న వారికి,ఇండ్లు,స్థలాలు, ఉద్యోగాలు ఉన్న వారికి ఇచ్చారని విమర్శించారు.అర్హత ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు దక్కేంత వరకు అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రేషన్‌కార్డు లేని వారిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులుగా గుర్తించడం సిగ్గుచేటన్నారు.గ్రామంలో అర్హులైన పేదలు చాలామంది ఉంటే వారిని కాదని బీఆర్ఎస్ జెండా మోసేవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని విమర్శించారు.ఒక్కో లబ్దిదారుని నుండి రూ.70 వేల నుండిరూ.లక్ష వరకు తీసుకున్నారన్నారు.ఇంత పెద్దమొత్తంలో అవినీతి అక్రమాలు జరుగుతుంటే వాటిని అడ్డుకోవాల్సిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు కావాలని పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై దాడి చేసిన ఎస్సై మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అప్పన్నగూడెం గ్రామంలో అక్రమంగా ఆక్రమించుకుని నివాసం ఉంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు.అధికారులు పేదల పక్షాన ఉండాలన్నారు. అధికార ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి పేదలకు అన్యాయం చేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.వెంటనే బొల్లం మల్లయ్య యాదవ్ జోక్యం చేసుకొని పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, కోటగోపి ,నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండలకార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు నాగంమల్లయ్య, కిన్నెరపోతయ్య, బూడిద లింగయ్య,బానోతు లచ్చీరాం, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు, చేగువేరా, ఐద్వా మండల ఉపాధ్యక్షులు ముల్కూరు మణెమ్మ, బీఆర్ఎస్ మండల నాయకులు సోమగాని జానకిరాములు,గోపగాని రాములు, బండారు ప్రభాకర్‌రెడ్డి, వ్యకాస నాయకులు బోర్రాజు ఎల్లయ్య, సంద్ర మధు, వీరమల్లు,వెంకట్, కుంచెం లక్ష్మీ పెరుమాళ్ల నాగమణి, పొడపంగి దుర్గమ్మ, ఏపూరి అనూష,కల్లేపల్లి సుగుణమ్మ,ఇట్టమల్ల మాణిక్యమ్మ, పులిగుజ్జు ఉప్పమ్మ ,తుర్క విజయ, దోసపాటి చిరంజీవి పాల్గొన్నారు.

రైతుసంఘం రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

• రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతుసంఘంరాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 14, 15,16వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో జరిగే తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు.దేశంలో వ్యవసాయరంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే చర్యలకు పూనుకుందని, దీనికోసం వ్యవసాయ సంస్కరణల పేరుతో మూడు నల్లచట్టాలు తీసుకొచ్చిందన్నారు.ఈ చట్టాల వలన భారత రైతాంగం వ్యవసాయం నుండి వేరు చేయబడే పరిస్థితి వచ్చిందని ఈ దివాలా కోరు విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ నేతృత్వంలో 56 సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా 13 నెలపాటు వీరోచితంగా పోరాటాన్ని కొనసాగించిందని వారన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోవిఫలమైందన్నారు. తరగతులకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి సాగర్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, టౌన్ నాయకులు సైదులు, వెంకన్న ,కాటయ్య ,ప్రసాద్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మూడేండ్లలోనే 30 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించా



• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మూడేండ్లుగా 30 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టుకే రన్ స్థానిక మిర్యాలగూడ నుండి గాంధీ పార్క్ వరకు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.3,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,రాబోయే రెండు నెలల్లో అన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టని కార్యక్రమాలు కూడా చాలా చేశామన్నారు. ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంతంలో కొంతకాలంగా నెలకొన్న సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని తాను పనిచేస్తున్నాని తెలిపారు.రాజకీయాలు ఎన్నికలకు మాత్రమే పరిమితం కావాలని అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దన్నారు.పోటీతత్వం అనేది అభివృద్ధిలో ఉండాలే తప్ప విమర్శలలో కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,మఠంపల్లి ఎంపీపీ ముడావత్ పార్వతి కొండానాయక్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి,జేఎస్‌డీ సైదులు, సీఐ రామలింగారెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆచార సంప్రదాయాలను ప్రతిఒక్కరూ గౌరవించాలి



• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆచార సంప్రదాయాలను ప్రతిఒక్కరూ గౌరవించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని అల్వాలాపురం గ్రామంలో బాల అభయాంజనేయ స్వామి, పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. గ్రామ దేవతలు గ్రామ సంరక్షకులు అని అన్నారు.ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు.అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని.ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమన్నారు.రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, సర్పంచ్ శోభారాణి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి భాస్కర్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, జగ్గయ్య శ్రీకాంత్, రంగనాయుడు, పాపారావు, , ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రీడాకారులకు ప్రోత్సాహకం

బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే క్రీడాకారులకు ప్రోత్సాహకం లభిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం ఎక్స్‌రోడ్ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు వారి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన 2కేరన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.ఆరోగ్య రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్యాషన్ పేరుతో ఆరోగ్యానికి కీడు చేసుకుంటున్నామన్నారు.ప్రతి విషయాన్ని అవగతం చేసుకుని మార్గదర్శకులుగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ఎంపీపీ కవితారెడ్డి,సీఐలు ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, ఎస్సైలు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులు సుమారు 6 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు,కల్వర్టులకు సర్పంచ్ పల్లెపంగ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో కల్లూరు గ్రామపంచాయతీని అన్ని విదాలుగా అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందిపాటి నాగవేణి గుర్వయ్య,మాజీ సర్పంచ్ మేకపోతుల శ్రీనివాస్‌గౌడ్,మాజీ సింగిల్‌విండో చైర్మెన్ కొంజేటి కరుణాకర్‌రావు,చెరువు సొసైటీ చైర్మెన్ బుడిగె రంగయ్య,పంచాయతీ కార్యదర్శి పద్మ,బుడిగె రోశయ్య,వార్డు సభ్యులు గజగంటి సంతోష,రెడపంగు ఉపేంద్ర,కోడాటి కృష్ణయ్య,మేకపోతుల నాగరాజు,గుడుగుంట్ల వెంకటేశ్వర్లు,చామకూరి హుస్సేన్,బుడిగె వెంకన్న,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకుమల్ల జ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.శంకరయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అలాగే అన్ని శాఖల మండల అధికారులు పూర్తి ప్రగతి నివేదికలు తీసుకొని నిర్ణీత సమయానికి హాజరు కావాలన్నారు



ఉచిత మెగాహెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

• డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజంలో కృష్ణవేణి ఫౌండేషన్ ద్వారా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి పేద ప్రజలకు సేవలు చేయడం అభినందనీయమని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగాహెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.నియోజకవర్గంలో పుట్టి కృష్ణవేణి ఫౌండేషన్ ద్వారా సేవలందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో సాధారణ వైద్య సేవలతో పాటు గుండెకు సంబంధించిన వాటిపై కూడా,2డి ఈకో, ఈసీజీ ,ఆర్‌బీఎస్, బీపీ చెకప్ తదితర వైద్య సేవలు నిర్వహించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో కృష్ణవేణి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవలు నిర్వహించుటకు ముందుకొస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, తుంగతుర్తి ఎస్సై డానియల్‌కుమార్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాగుల్‌మీరా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, డైరెక్టర్ వెంకట గోపాల్ ,జర్నలిస్టులు తాళ్లపల్లి సోమన్న, ఎండి నజీరుద్దీన్, ఓరుగంటి సుభాష్, శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రామచంద్రు, ఎల్లయ్య ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో పోలీసుల పాత్ర కీలకం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల పాత్ర చాలా గొప్పదని,దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రం సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రగతిపథంలో కొనసాగుతూ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు తుంగతుర్తి నియోజకవర్గం పగలు ప్రతీకారాలతో,రక్తపుటేరులు పారుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని,నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలంగా మారిందని తెలిపారు.నియోజకవర్గంలో సాగు, తాగునీరు సౌకర్యం కల్పించి ప్రజల ఆశీస్సులతో రెండుసార్లు విజయం సాధించానన్నారు.అది నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమేనని పేర్కొన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీసుకోవడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు,పీడీ కిరణ్‌కుమార్,సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం,తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్,తుంగతుర్తి ఎస్ఐ డానియల్‌కుమార్,మద్దిరాల ఎస్సై నర్సింగ్ వెంకన్న,తిరుమలగిరి ఎస్సై శివకుమార్,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,తుంగతుర్తి వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,తహసీల్దార్ రాంప్రసాద్,ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య పాల్గొన్నారు.



పేదలకు ఇండ్లు స్థలాలు, 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నిలువ నీడ లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు లేక డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని హామీ ఇచ్చారన్నారు.కానీ ఈ 9 ఏండ్ల కాలంలో అర్హులైన వారికి ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు సుమారు 40 లక్షల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరం ఉంటే కంటి తడుపు చర్యగా మూడు లక్షల మాత్రమే కట్టించారని ఆరోపించారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, జిల్లానాయకులు నాగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పట్టణ కార్యదర్శి ఎస్‌కె.గులాం, ఐఎఫ్‌టీయూ నాయకులు వాజిద్, పీడీఎస్‌యూ యునాయకులు సింహాద్రి, నవీన్, రాధ, మీనాక్షి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే ఉజ్వల భవిష్యత్

నేరేడుచర్ల:ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కరపత్రాల ద్వారా పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం మన బాధ్యత బట్టు మధు అన్నారు.మండలపరిధిలోని దిర్శించర్ల గ్రామంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ అన్ని వసతులు, మంచి విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంచి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, కట్టామాధవి, గ్రామ కార్యదర్శి మద్దిరాల రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, వెంకటలక్ష్మీ, స్వాతి, కోటిరెడ్డి, వెంకటకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 13 జూన్ 2023

పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని పేద కుటుంబాలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ రమణగోని శంకర్ సోమవారం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో 100 పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు ఉడుగు వెంకటేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, పాల కుర్ల జంగయ్య గౌడు, బత్తుల జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డు పద్మ కొండాపురం కొండాపురం దుర్గయ్య, కడారి ఐలయ్య, ఎర్రగోని సత్యనారాయణ, ఎర్ర గణేష్, ఊదరి రంగయ్య, పోలేపల్లి జంగయ్య, కడారి కల్పన, పల్లె వెంకటరెడ్డి, ముత్యాలు, అంజయ్య బాతరాజు లింగస్వామి, గణేష్, పాల్గొన్నారు.

క్రీడాకారుడు గణేష్‌కు కుంభం సన్మానం

నవతెలంగాణ - భువనగిరి



అథ్లెటిక్ క్రీడాకారుడు మరికొండ గణేష్‌ను సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడలతో ఆత్మస్థైర్యం మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రతి విద్యార్థి విధిగా వ్యాయామం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ వడిచర్ల కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్, కుక్కదువు సోమయ్య, చల్లగురుగుల రఘుబాబు, తాడూరు చంద్రయ్య, తాడూరు నర్సింహ, గుర్రం శీను పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన సుధగాని పరశురాములకు 17,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పీఏసీఎస్ చైర్మెన్ మొగుల గాని మల్లేశం సోమవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి ,వార్డు సభ్యులు బోడ విజయ్, సుధ గాని సువర్ణ ,పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, యాదగిరి, బాబు, సోములు, చంద్రయ్య ,స్వామి, సిద్దులు, కృష్ణ ,బాలయ్య ,వెంకటేష్, ప్రభాకర్, లింగయ్య ,యాదగిరి ,వెంకటేష్ ,మల్లయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ నిర్మించొద్దని వినతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి మండల పరిషత్ ,జిల్లా పరిషత్ కార్యాలయాల మధ్య నిర్మిస్తున్న ప్రహరీ గోడను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భువనగిరి సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించి, రెండు కార్యాలయాలు ఉమ్మడిగా సమావేశాలు నిర్వహించుకునే ఈ స్థలంలో ఎవరికి తెలియకుండా ఈ గోడను నిర్మించొద్దన్నారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత జిల్లా జెడ్పీ సీఈఓతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, ఎంపీటీసీలు పాశం శివానంద్, బొక్క కొండల్ రెడ్డి, కంచి లలిత మల్లయ్య, రాంపల్లి కృష్ణ గౌడ్, ఉడుత శారద ఆంజనేయులు,సర్పంచులు నోముల పద్మ మహేందర్ రెడ్డి, పడాల అనిత వెంకటేష్, నాయక్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొన్నారు.

చికెన్ షాప్ సీజ్

నవతెలంగాణ- మోత్కూర్



దుర్వాసన వస్తున్న చికెన్ అమ్ముతున్నారని మున్సిపల్ సిబ్బంది ఓ చికెన్ షాప్ ను సీజ్ చేశారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని స్నేహ చికెన్ సెంటర్ లో దుర్వాసన వస్తున్న చికెన్ అమ్ముతుండటంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఆదేశాలతో షాపును తనిఖీ చేసి సీజ్ సిబ్బంది సీజ్ చేశారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ మాట్లాడుతూ మాంసం వ్యాపారులు నాణ్యమైన మాంసం విక్రయించాలని, లేనిపక్షంలో ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ కుమార్, సంతు, చారి, నరేందర్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భవిష్యత్ కార్యాచరణ సమావేశం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ సమావేశం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యా సాగర్ అధ్యక్షతన జరిగిన ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు భండ్రు శోబారాణి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, నియోజకవర్గ నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బోల్ల కొండల్ రెడ్డి, మూట కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యేల్లంల సంజీవ రెడ్డి,చల్లూరు సర్పంచ్ వంచ వీరా రెడ్డి,తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఆలేరు,గుట్ట మాజీ జెట్పిటిసిలు, కొంతం మోహన్ రెడ్డి,మంద లక్ష్మి,ఆలేరు మాజీ సర్పంచ్ నిర్మల నరేందర్, జిల్లా,మండల నాయకులు,రంగ శ్రీనివాస్, బాల్ రెడ్డి, చాడ సురేందర్ రెడ్డి,థిప్పారం బాను ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంతంగి గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం మాట్లాడుతూ డోర్ డెలివరీ గ్యాస్ సరఫరా చేసినందుకు అదనంగా రూ.50 తీసుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నారని ఆరోపించారు. దండు మల్కాపురం గ్రామంలోని ఇండ్ల పైనుంచి వెళ్లిన 11 కేవీ విద్యుత్తును తొలగించాలని ఎంపీటీసీ చిట్టెంపెల్లి శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీడీవో సందీప్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.కాటమరాజు, విద్యుత్ ఏఈ సతీష్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్ భూనిర్వాసితులకు బెయిల్ మంజూరు

నవతెలంగాణ- భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి గ్రామంలో ట్రిబుల్ ఆర్ బాధితులు గతనెల 30న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసిన రైతుల పైన పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. 12 రోజులకు ఎటికేలకు సోమవారం కోర్టు బెల్ మంజూరు చేసింది. సెక్షన్స్ వీరిపై 147,148,341,436,427,353,120B ఆర్ బై డబ్ల్యు 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎ6గూడూరు నారాయణరెడ్డి ఎ5తంగళ్ళపల్లి రవికుమార్ వీరికి ముందస్తు బెయిల్ మంజూరైనది. నేడు ఎ1గడ్డమీద మల్లేష్, ఎ2 పల్లెర్ల యాదగిరి, ఎ3: అవిశెట్టి నిఖిల్ ఎ4 మల్లె పోయిన బాలు నేడు సెషన్ కోర్టు బెల్ మంజూరు చేసింది.

ట్రిబుల్ ఆర్ పై పోరాటం ఆగదు.

ట్రిబుల్ ఆర్ రోడ్డు ప్రణాళిక మార్పు రావడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పోరాటం ఆగదని గ్రామ రైతులు పేర్కొన్నారు. శాంతియుత పోరాటాన్ని పోలీసులు కొందరు ప్రజాప్రతినిధులు కలిసి మాపై కేసులు నమోదు చేశారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో ఐకేపి, పీఏసీఎస్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రెండు నెలలుగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షులు గాదె హరేందర్ అన్నారు. అధ్యక్షతన ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలు అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు గజ్జి ఉప్పలయ్య,ఎర్రవాలా నర్సింహ,కనకుంట్ల రామయ్య,కనకుంట్ల నర్సింహ,గుంతకళ్ల మైసయ్య,జంగారెడ్డి, పార్టీ నాయకులు జిల్లాఇంచార్జిలు కొండమడుగు రాజు,బండారు రవివర్ధన్,జిల్లాఅధ్యక్షులు ఉప్పల జహంగీర్,కార్మికశాఖ జిల్లాఅధ్యక్షులు బొల్లేపల్లి అనిల్ కుమార్,పాల్గొన్నారు.

భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , కలెక్టర్ పమేలా సత్పతి, డీసీపీ రాజేష్‌చంద్ర

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి కోట ట్రెక్కింగ్‌ను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ జాయింట్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణలో ఏకశిల పర్వతమైన భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేస్తూ 200 మీటర్ల జాతీయ జెండాను సుమారు 300 మందితో రాణి మహల్ వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యేఎగురవేశారు. పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు, ప్రజలు అందరూ కలిసి 200 మీటర్ల జాతీయ జెండాను కోట చుట్టూ ప్రదర్శిస్తూ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమంలో తానుస్వయంగా మొదటిసారి భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేసి జెండా ఎగరవేయడం గొప్ప అనుభూతిని కలిగించిందన్నారు. భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసులు ప్రజలకు దగ్గర చేస్తూ శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం ముందుంటుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనాంజనేయులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





చౌటుప్పల్

చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు చౌరస్తా వద్ద2కేరన్‌ను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను చూస్తుంటే దశాబ్దిలా కాకుండా, శతాబ్ది లాగా నిర్వహిస్తున్నట్లు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసుల ఆత్మబలిదానాలను తెలంగాణ సమాజం మర్చిపోనిదన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ను ప్రవేశపెట్టి ఒక రోల్ మోడల్ గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మొగులయ్య, సిఐ దేవేందర్, మున్సిపల్, సింగిల్ విండో చైర్మెన్లు, వెన్ రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి, ఎస్ఐలు, కౌన్సిలర్లు, పోలీసులు, నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు రూ.10 వేల లోపు ఇస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు కార్మికులకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,కార్మికులకు 8 గంటల పనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మల్లేశం ,కుమారస్వామి, బాలరాజు, సంపత్ కుమార్, ప్రసాద్, సురేష్, సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి

- గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళ్తామని పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏవోకి వినతిపత్రం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా ఉన్నారని ఏళ్ల తరబడిగా గ్రామపంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలకు సంబంధించిన వారు నిరక్షరాశులుగా పనిచేస్తూ, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటరు లైట్లు పారిశుద్ధ్యం లాంటి పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు లేక చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ, వేట్టి చాకిరీ చేయించుకోవడం ఎంతవరకు సమంజసం అని, బంగారు తెలంగాణ అంటూ దశాబ్ద ఉత్సవాలు జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా జేఏసీ కన్వీనర్ పొట్ట యాదమ్మ, బందెల భిక్షం, మంద యాదగిరి, ఎస్ కే సలీం, యాదయ్య, స్వామి, కిష్టయ్య, ఐలయ్య , సాయిలు, ఎల్లమ్మ, లక్ష్మీ లు పాల్గొన్నారు.

ఐలూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- చౌటుప్పల్



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తృతీయ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో వాల్ పోస్టర్లు, కరపత్రాలను న్యాయ వాదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ మాట్లాడారు. ఈనెల 17,18 తేదీలలో భువనగిరిలో నిర్వహించే యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యువ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకోవడానికి ఐదేండ్ల వరకు నెలకు రూ.5000 చొప్పున చెల్లించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జల్ల రమేష్, కోశాధికారి మైపాల్ రెడ్డి, లైబ్రేరియన్, జక్కర్తి శేఖర్, లేడీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లి స్వాతి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రాపోలు వేణు, సీనియర్ న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణ, ఎండి ఖయ్యాం, కిరణ్, చంద్రబాబు, సత్యనారాయణ, జ్యోతి, శివ, శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ -మోత్కూరు

పాఠశాలలు పున ప్రారంభం కావడంతో సోమవారం మోత్కూర్ మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) నుంచి ప్రభుత్వ పాఠశాలలకు జాతీయ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. పాఠశాలల ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను ఎమ్మార్సీలకు పంపింది. విద్యార్థులకు త్వరితగతిన పాఠ్య పుస్తకాలు అందించడం కోసం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాచారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస రావు, హన్మంతు, రవీందర్ రెడ్డి, సీఆర్పీలు యాదయ్య, వెంకటేశం, యాదగిరి, షాజహాన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆసరాగా బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు

- గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో, ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్యతరగతి, నిరుపేద ప్రజలకు ఆసరా నిలుస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ. 60 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో మునుపెన్నడూ ఈ ప్రభుత్వం చేయని అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమైందన్నారు.అన్ని విధాలుగా ఎన్నారం గ్రామం ముందుండాలనే 1 కోటి పై చిలుకు నిధులు గ్రామానికి కేటాయించామన్నారు. రూ. 22 లక్షలతో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు పూర్తి చేశామన్నారు. ఆంజనేయ దేవాలయ పునర్నిర్మాణానికి రూ 5 లక్షలు విరాళం ప్రకటించారు. గ్రామ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పిఎసిఎస్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు ఏనుగు జయమ్మ వెంకట్ రెడ్డి, దోమల సతీష్, ఉప సర్పంచ్ బిక్షం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరు శంకర్, నాయకులు సుధాకర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, జానీ పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 25 మంది విద్యార్థులు ఎంపిక

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



గిరిజన సంక్షేమ పథకం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఫీజు రీఅంబర్స్మెంట్ కింద 25 మంది ఎస్టీ విద్యార్థులకు యాదగిరిగుట్ట లోని శ్రీవిద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో లాటరీ పద్ధతిలో ప్రవేశం కల్పించినట్టు జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులకు సీట్లు కేటాయించారు. మూడవ తరగతిలో 13 సీట్లు, ఐదవ తరగతిలో 6 సీట్లు 8వ తరగతిలో 6 సీట్లు మొత్తం 25 సీట్ల కోసం లాటరీ నిర్వహించినట్టు 30 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద పదవ తరగతి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యంతో పాటు హాస్టల్, భోజన వసతి కల్పించడం జరుగుతుందనారు. 76 మంది గిరిజన విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో ప్రవేశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నాగిరెడ్డి, సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదివారం జరిగిన కాంగ్రెస్ సమావేశం చెల్లదు'

నవతెలంగాణ -ఆలేరుటౌన్



టీపీసీసీ నుంచి గాని, డీసీసీ నుంచి గాని ఎలాంటి సందేశం లేకున్నా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్టీ పెద్దమనుషులను తప్పుదోవ పట్టించేందుకు ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ పెద్ద మనుషులమని చెప్పుకునేవారు గుండ్లగూడెం కెబీఆర్ గార్డెన్‌లో సమావేశానికి పోవడం అనేది శోచనీయంగా ఉందని సమావేశం చెల్లదని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఎజాజ్, మండల అధ్యక్షుడు కె .వెంకటేశ్వరరాజ అన్నారు. సోమవారంమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిబీర్ల ఐలయ్య ఎల్లవేళలా నిత్యం ప్రజలలో ఉంటూ పనిచేస్తున్నారన్నారు. ఆలేరు ప్రజల సాధక బాధకాలు చూసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ,2023లో కాంగ్రెస్ పార్టీని గెలుపు దిశగా తీసుకెళ్తున్నారన్నారు. కెబీఆర్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాన్ని ఖండిస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గందమల్ల అశోకు, వల్లపు ఉప్పలయ్య, వీరమల్లయ్య, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్ , సుంకరి విక్రమ్, అజయ్ , దడిగే అనిల్, మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు , కాసుల భాస్కర్, చిన్నం రాజు ,భార్గవ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు ఇవ్వాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం



పట్టణ కేంద్రంలో, గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం డిమాండ్ చేశారు . సోమవారం ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బ్రహ్మాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూములను వెంటనే గుర్తించిన అర్హులకు కేటాయించాలని ,ఇప్పటికే జాప్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మైలారం లక్ష్మయ్య, ముక్కర్ల పున్నమ్మ, రమేష్, నరేష, బాలమణి ,కిష్టయ్య, జి.ఎల్లయ్య, బాల నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 37 Of 2022

Between:
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD, Bhongir Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age: 39 years, R/o. Nalgonda town and District.
...Disputant

AND

1. Gajji Srinivas, S/o. Agamallu, Age about 39 years, Occ: Petrol Tank Driver, R/o. H.No. 5-119, Bollepally Village, Bhongir Mandal, Yadadri Bhongir District.
2. Nallavelli Ramesh, S/o. Narsimha, Age about 46 years, Occ: Asst Lineman TSSPDCL, R/o. H.No.2-4-95, Gandhi Nagar, Bhongir Town , Yadadri Bhongir Dist.
3. Reddy Swaroopa, D/o. Bikshapathy, Age about 46 years, Occ: Jr. Asst TSSPDCL, R/o. H.No.2-2-105, Kummariwada, Bhongir Town, Yadadri Bhongir District.
4. Arra Jalender Reddy, S/o. Srinivas Reddy, Age about 37 years, Occ: Business, R/o. H.No. 1-3-95, Kisan Nagar, Bhongir Town, Yadadri Bhongir District.

...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FBGT36F Ticket No.21 Which was sanctioned bearing prior sanction order No. 272/2016 on 15-09-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 31,422-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 26-06-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 377 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Choutuppal Branch, Represented by its Legal Officer, M.Narsima Raju,S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District
...Disputant

AND

1. Aitharaju Linga Swamy, S/o. Somaiah,Age about 32 years, Occ: Business, R/o. H.No.H.No.2-23, Dharmojgudem Village, Choutuppal Mondal, Yadadri Bhongir District.
2. Bathula Sampath Kumar, S/o. Srihari, Age about 32 years, Occ:Dy. Executive Engineer, R/o. H.No. 2-64,Dharmojgudem Village,Choutuppal Mondal, Yadadri Bhongir District.
3. Penden Ravi Kiran, S/o.Purusotham, Age about 29 years, Occ: Asst. Executive Engineer,R/o. H.No.2-19,Koratikal Village, Atmakur Mandal, Yadadri Bhongir District.
4. Samakura Rajaiah, S/o.Buchaiah, Age about 50 years, Occ:RTC Driver, R/o. H.No.7-1,Thandepally Village, Choutuppal Mandal, Yadadri Bhongir District.
5. Gaddam Srikanth , S/o. Yadagiri , Age about 33 years, RTC Conductor, R/o. H.No. H.No.2-74, Dharmojgudem Village, Choutuppal Mondal,Yadadri Bhongir District.

...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TCUT04J Ticket No.20 Which was sanctioned bearing prior sanction order No. 325/2018 on 24-12-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs .2,26,617-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 26-06-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-కోదాడరూరల్

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం పట్టణపరిధిలోని కొమరబండ గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్‌గౌడ్, మామిడి రామారావు, సీతయ్య, వీరబాబు,బత్తుల కిట్టు, నాగేశ్వరావు, సర్వయ్య, వెంకన్న, కొర్ర పిడతల నాగరాజు, అఖిల్, లింగరాజు, సైదులు, యాదవ కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మార్గం ప్రేమలత ప్రభాకర్‌ల పెండ్లిరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐతశ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ పద్మారెడ్డి, గుండా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోనే 11వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆర్సీ,సీసీరోడ్లు, డ్రయినేజీ పనులకు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్‌తో కలిసి మున్సిపల్‌చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో వార్డులో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం శ్రావణ్‌కుమార్ బర్తడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాములశివారెడ్డి,ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి ఎరగని నాగన్న, పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,జక్కుల మల్లయ్య ముసం సత్యనారాయణ,వెలిదండ వీరారెడ్డి, కారింగుల విజయ, డీఎస్.రాజు, సైదులు, ఆర్,రాము, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ పునర్‌ప్రతిష్ఠమహోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని వేపలసింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభపునర్‌ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొన్ని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు,జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ముడెం గోపిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కడియం వెంకటరెడ్డి, పెద్దారపు భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకపూజలు నిర్వహించిన సురేష్‌రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని పెద్దగారకుంట తండాలో బొడ్రాయి ప్రతిష్ఠించి నాలుగేండ్లు పూర్తయినా సందర్భంగా నిర్వహించిన బొడ్రాయి పండుగకు హాజరై కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు గ్రామ నాయకులతో కలిసి సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రమ్య మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేరిపోతుల పరుశరాములు కూతురు రమ్య పాముకాటుతో మృతిచెందింది. సోమవారం ఆమె మృతదేహాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కిష్టయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మధు ,వార్డ్ మెంబర్ స్వామి, సీనియర్ నాయకులు దశరథ ,మల్లేష్, శివశంకర్, ఉదయ్, సునీల్ ,మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరి వంశవృక్షం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా కేంద్రానికి కస్తూరి హాస్పిటల్స్ ఎండి కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కస్తూరి వారి ఆత్మీయ సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున యాదగిరి గుట్టలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి వంశవృక్షం కస్తూరి కుటుంబ సభ్యులు పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మెన్ చిట్టి పోరు విజయలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎంత ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కస్తూరి వారి వంశవృక్షము పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను ముందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి రాందాస్ వీరనారాయణ రాజారామ్ కిష్టయ్య సుదర్శన్ బిక్షపతి రామాంజనేయ విమల బలరాం లు కస్తూరి కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రజాప్రతినిధుల ఆగ్రహం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలో మిషన్ భగీరథ తాగు నీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు.సోమవారం మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తిప్పన విజయసింహారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బి.వెంకటరమణచౌదరి, జంకుతండా, జాలుబాయ్‌తండా సర్పంచులు రవీందర్‌నాయక్, ఎంపీటీసీ గురవయ్య మిషన్ భగీరథ నీరు గ్రామాలకు సరఫరా కావడం లేదని ఆరోపించారు.వేసవి కాలం ఇబ్బందులు లేకుండా చూడాలని సమావేశల్లో ఎన్ని సార్లు చెప్పిన ఫలితం లేదని విమర్శించారు.ఒక దశలో తాము అధికార పక్షంలో ప్రతిపక్షంలో ఉన్నామా అని విజయ సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వేసవి అయిపోతున్నా నీటి ఇబ్బందులు తొలగించక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు .యుద్ధప్రతిపాదికన మెటీరియల్ కొనుగోలు చేసి నీరందించే చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని బి.అన్నారం సర్పంచ్ వీరారెడ్డి ఆరోపించారు.వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే మూడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా పట్టించుకోవడం లేదన్నారు.స్పందించిన విద్యుత్ సబ్ ఇంజనీర్ మాట్లాడుతూ తగు చర్యలు తీసుకుంటామన్నారు.మన ఊరు-మన బడి కింద 15 పాఠశాలల మరమ్మతులు జరుగుతున్నాయని ఎంఇఓ బాలాజీనాయక్ పేర్కొనగా త్వరగా పూర్తి చేయాలని విజయసింహారెడ్డి అన్నారు. సమావేశానికి హాజరైన మిర్యాలగూడ జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీరు కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న కనిపించడం లేదా... మిషన్ భగీరథ అధికారులు ఏం చేస్తున్నారు.. అని సంబంధిత శాఖ ఏఈ వెంకట్‌రెడ్డిపై మండిపడ్డారు.ప్రజా ప్రతినిధులు తాగునీటి ఎద్దడిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం చేయకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దున్నపోతు మీద వాన పడినట్లుంది మిషన్ భగీరథ అధికారుల పనితీరు అని వాపోయారు. అధికారుల తీరు మారాలని, నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో వెంటనే సమస్య పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 12 నుంచి 17 వరకు ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 20న విద్యా దినోత్సవం నిర్వహించడంతోపాటు పాఠశాల విద్యార్థులకు 250 (ఎం.ఎల్) రాగి జావ అందజేయనున్నట్లు తెలిపారు. 31 పాఠశాలలో మన ఊరు మనబడి కింద ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని డిజిటల్ బోధన ప్రారంభమైందని, 14 పాఠశాలలో లైబ్రరీ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి స్టెఫీగ్రాఫ్ మాట్లాడుతూ జరుగు విత్తనాలు సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు 400 బస్తాలు జిలుగు మిర్యాలగూడ లో అందుబాటులో ఉన్నాయని 120 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు రావాల్సి ఉందన్నారు.ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అందరు సహకరించాలన్నారు. మిర్యాలగూడ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఐసీడీఎస్ పీఓ మమత, ఎంపీఓ వీరారెడ్డి, ఏఈఈలు ఆదినారాయణ, మౌనిక, దీక్షిత, బీసీడబ్ల్యూ తరపున జానిమియా,ఆలగడప పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ కర్ణాకర్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 307వ రోజుకు కొనసాగింది. ఈ దీక్షకి చల్లురిచిన్నపోచయ్య, గంధమల్లవెంకటేశం, మడురివెంకటేశం ,బండరీరాజు, కలకుట్ల కొమురయ్య, శ్యామల భాస్కర్ , బల్ల నరహరి, కలకుంట్ల వెంకటేశం నారాయణ, జయరాములు, కటకం నగేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ,ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్‌జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శారజిపేట గ్రామానికి చెందిన ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిరమైన వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలను డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,కొల్లూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గదపాక నాగరాజు, మండల బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ ,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్ ,ఉప సర్పంచ్ కంతి మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో వడ్ల ఉపేంద్ర ఎల్లమ్మ ,వడ్ల జయమ్మ ,పారుపల్లి అండమ్మ, గిరిబోయిన అండమ్మ లకు ఆలేరు శాస్త్ర సభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారం తో లక్ష 116 రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు కావడంతో సోమవారం సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు వాటిని అందజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్ల సోమయ్య ,అంజయ్య, ఇస్తారి ,ఉప్పలయ్య, లక్ష్మి ,భరత్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కొనసాగుతా

చందంపేట:దేవరకొండ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ నాయకత్వంలో పని చేస్తానని నేరేడుగొమ్ము మండలం బచ్చాపురం సర్పంచ్ శ్రీదేవిజవహార్‌లాల్ అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.గ్రామ ప్రజల కోరిక మేరకు ఉంటానన్నారు.బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమన్నారు.

న్యాయవాద పట్టాభద్రుల నుండి దరఖాస్తులు

నల్గొండకలెక్టరేట్: విద్యా సంవత్సరం 2023 - 24 కు సంబంధించి న్యాయవాద వృత్తిలో మూడు సంవత్సరాల శిక్షణ కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఎస్సీ న్యాయవాద పట్టా భద్రుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిడి సల్మాబాను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ శాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులై తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల లోపు ఉన్న ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో నెలకు 1000 రూపాయల స్కాలర్‌షిప్, పుస్తకాల కోసం ఒకసారి 6వేల రూపాయలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 30 లోపు telanganaepass. cgg. gov. in ద్వారా దరఖాస్తు చేసుకొని పూర్తి బయోడేటా తో పాటు మీసేవ ద్వారా పొందిన కులం, ఆదాయం, డిగ్రీ మార్కుల జాబితా బార్ కౌన్సిల్ నమోదు పత్రం జతచేసి సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన రైతుబంధు కన్వీనర్

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జానీ- సహెదా కూతుళ్ల సన, సానియాల నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలకోఆప్షన్ సభ్యులు ఎస్కె.అబ్బాస్, జినుకల నరేష్, వీరమల్ల శేఖర్, దండిగా సాలయ్య, వెంకన్న, సైదిరెడ్డి, యస్ రవి, నిరంజన్, పర్వతాలు, గండికోట రాజు, అల్తాప్, శంకరయ్య, శివ, సత్తయ్య, రామలింగం, కార్తిక్ తదితరులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో రైతుమృతి

భువనగిరిరూరల్ :వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యమును తూర్పార పట్టుతుండగా ప్రమాదవశాత్తు మిషన్ వద్ద వైరు తేలి ఉండడంతో విద్యుత్ శాఖకు గురై రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎర్రంబెల్లి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ఎర్రబెల్లి గ్రామానికి చెందిన గడ్డల కృష్ణస్వామి యాదవ్ (50) వరి ధాన్యాన్ని అమ్మడంలో భాగంగా ఆదివారం రాత్రి తూర్పుపడుతుండగా మిషన్ వైరు తేలి ఉండడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖకు గురై మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కొడుకులు , ఒక కుమార్తె ఉన్నారు.కాగా విద్యుత్ శాఖకు గురైన కృష్ణ స్వామికి న్యాయం చేయాలని పిఏసిఎస్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులను రైతులు డిమాండ్ చేశారు.మృతుని బంధువుల ఫిర్యాదు రూరల్ ఎస్సై దిలీప్ కుమార్ కేసుదర్యాప్తు చేస్తున్నారు..

ఐలూ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- రామన్నపేట

ఈనెల 17, 18 లలో రెండు రోజులపాటు భువనగిరి దీప్తి హోటల్ లో నిర్వహించే



ఐలూ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంక రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్వల్ బయాన్ ముఖ్య అతిథులుగా హాజరు రానున్నారని ఆయన తెలిపారు. ఐ లు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా17న ప్రారంభం సందర్భంగా న్యాయ పంపిణీలో న్యాయవాదుల పాత్ర అనే అంశం పై సెమినార్ లో ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి బి సుదర్శన్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. 18 న రాజ్యాంగం, న్యాయవ్యవస్థ అనే అంశంపై సెమినార్ కు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ బుయాన్, ముఖ్యఅతిథి తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నర్సింహ రెడ్డి, హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ మహాసభలకు 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, నాయకులు యాదాసు యాదయ్య, గోకారం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈతకెళ్లి యువకుడు మృతి

నవతెలంగాణ -చిట్యాల

బావిలో ఈతకొట్టడానికి వెళ్లి యువకుడు మృతిచెందిన సంఘటన చిట్యాల మండలం ఉరుమడ్లలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మహేష్ (20) బావిలో ఈతకు కొట్టేందుకు వెళ్లాడు. బావిలో దూకి ఈతకొడుతూ నీటిలో మునిగి మృతి చెందాడు. మృతదేహం కోసం స్థానికులు గాలిస్తున్నారు. వారి కుటుంబంలో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డును మరింత నాణ్యతగా నిర్మించాలి

నవతెలంగాణ- రామన్నపేట



రామన్నపేట నుండి కేసారం వరకు నిర్మితమవుతున్న తార్ రోడ్డును మరింత నాణ్యతగా నిర్మించాలని సిరిపురం గ్రామ ఎంపీటీసీ బడుగు రమేష్, సీపీఐ నాయకులు బలుగూరి అంజయ్య గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నిర్మితమవుతున్న తార్ రోడ్డును పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ధ్వంసం అయి ప్రయాణానికి ప్రాణ సంకటంగా ఉన్న ఈ రోడ్డును నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. నాణ్యత పాటించడంలో పట్టు విడుపులు ఉండరాదు అన్నారు. ప్రజలు కూడా నూతనంగా నిర్మితమవుతున్న ఈ రోడ్డును కాపాడుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ నాయకులు ఏళ్ల సంతోష్ రెడ్డి, కూనూరు వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఖాళీగా ఉపాధ్యాయులు

- ఫోన్ తో కాలక్షేపం చేస్తున్న వైనం
- సర్కారు బడిలో వింత పరిస్థితి

నవతెలంగాణ-చివ్వెంల



దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మితమవుతుంది. బావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన బోధన అందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేకపోవడం.. టీచర్లు ఎక్కువగా ఉన్న చోట విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. సోమవారం మండలపరిధిలోని రాంకోటితండాలోని ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఖాళీగా కూర్చొని ఫోన్‌తో కాలక్షేపం చేస్తున్నారు.పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.మెరుగైన విద్యాబోధన కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న ఆయా కార్యక్రమాల ఫలితం కనిపించడం లేదు.ప్రభుత్వం లక్ష్యం నీరు గారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఉన్నతాధికారులు పాఠశాలలను సందర్శించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

విరాళం అందజేత

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గల ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధి కోసం సోమవారం వైష్ణో దేవి ఫౌండేషన్ (ఎస్ వీ) ఆధ్వర్యంలో గుడి చైర్మన్ దోనూరి శేఖర్ రెడ్డి కి ఎస్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి రూ.26116 లు విరాళంగా అందజేశారు. ఆయన వెంట బర్ల వెంకటేష్, గనం రమేష్,శంకర్,కోడూరి సత్యం,ఎల్లంకి వెంకటేష్ ఉన్నారు.

మండల సమగ్రాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి : ఎంపీపీ

- ధాన్యం కొనుగోలు పై ఎంపీటీసీల నిరసన

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండల సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసే అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి , మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ అందుబాటులో ఉండాలని, సంబంధిత ఎజెండా సమాచారంతో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని తెలిపారు. ప్రజలు ప్రజాప్రతినిధి అధికారులు అందరూ కలిసి భువనగిరి మండలాన్ని అభివృద్ధిలో ముందుండి నడిపించాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి, వినిపించారు. వెంటనే దాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ పాశం శివ నందు, మట్ట పారిజాత శంకర్ బాబు, కంచి లలితా మల్లయ్య, గడ్డమీది చంద్రకళ వీరస్వామి గౌడ్, శారద ఆంజనేయులు యాదవ్ భువనగిరి మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐ కె పి, పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆలస్యంగా కొనుగోలు జరపడంపై సభ ముందు ధాన్యాన్ని పోసి నిరసన తెలిపారు. వెంటనే దాన్ని కొనుగోలుకు చర్యలు చేపడతామని ఎంపీపీ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం ఎంపీపీ సివిల్ సప్లై డిఎం తో ధాన్యం కొనుగోలు పై చర్చించారు. ఎంపీడీవో కార్యాలయం ముందు చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మండల సర్వే సభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ప్రహరీ గోడను పరిశీలించి, నిరసన తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

సీపీఆర్ పై అవగాహన

వయసుతో సంబంధం లేకుండా వస్తున్న గుండెపోటును మంచి ప్రజలను ప్రాణాలు రక్షించుకోవడానికి సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైన వారిని రక్షించే అవకాశాలు సిపిఆర్ పద్ధతి ద్వారా ఎక్కువగా ఉన్నాయని మూడో కొండూరు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. గుండెపోటు వచ్చిన వారు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం చేపట్టి వెంటనే 108కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, భువనగిరి పిఎ సి ఎస్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి, ఎంపీటీసీలు రాంపల్లి కృష్ణ గౌడ్, బొక్క కొండల రెడ్డి, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్



ప్రజావాణికి వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆర్జీలను వివిధ శాఖల అధికారులకు అందజేసి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనడం లేదని రైతుల నిరసన

నవతెలంగాణ- మోత్కూర్



మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామంలోని సింగల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తమ ధాన్యం కొనడం లేదని రైతులు సోమవారం నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రానికి దాన్యం తెచ్చి నెలరోజులు అవుతుందని అకాల వర్షంతో ధాన్యం పలుమార్లు తడిసిందని, మొలకెత్తి రంగు మారిందని తమ ధాన్యం కొనడం లేదని రైతులు వల్లందాస్ వెంకటయ్య, ఆవుల వెంకన్న, వంగూరి అశోక్, ముక్కెర్ల నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నలుగురు రైతులకు చెందిన ధాన్యం సుమారు 800 బస్తాలు ఉందని అధికారులు స్పందించి వెంటనే తమ ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటి సతీష్ కుమార్, తొంట నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై సింగిల్ విండో సీఈవో వరలక్ష్మిని వివరణ కోరగా ఆ నలుగురు రైతుల ధాన్యం తడిసి రంగు మారి మచ్చ వచ్చిందని, ఏఈఓ ఆ ధాన్యం సర్టిఫై చేయలేదని, రైస్ మిల్లుకు ఆ ధాన్యం శాంపిల్ పంపిగా బాగోలేదని మిల్లు యజమాని తీసుకోవడానికి నిరాకరించారని తెలిపారు.

ఘనంగా దుబ్బాక నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పానగల్ లోని చారిత్రాత్మక ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రక్తదానం చేశారు.రాత్రి క్లాక్ టవర్ సెంటర్లో కేక్ కట్ చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దుబ్బాక నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దుబ్బాక నరసింహారెడ్డి బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక నరసింహారెడ్డి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న కైలాస నేత, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు,నల్గొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, నాయకులు అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి,సూరెడ్డి సరస్వతి, చిన్నాల జానయ్య,నాంపల్లి భాగ్య,పద్మ, జయమ్మ, పుట్టకోటయ్య,పిన్నపురెడ్డి జాన్ రెడ్డి,చర్లపల్లి గౌతం,చింత యాదగిరి, మర్రి మదన్, మహేందర్, పుట్ట చంద్రశేఖర్, పగిళ్ల రాజు,యాదగిరి,అజయ్, పగిళ్ల శివ, మాలడుగు రమేష్ పాల్గొన్నారు.



నేపాల్ ఉప ప్రధాని నారాయణ కజి శ్రేష్ఠతో గోలి పద్మ

నవతెలంగాణ-సూర్యాపేట

నేపాల్ రాజధాని ఖాట్మండులో రెండు రోజులపాటు జరిగిన విద్యా సదస్సుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ హాజరయ్యారు.ఇంటర్నేషనల్ స్థాయిలో దక్షిణాసియాలో జరిగిన విద్యా సదస్సులో బంగ్లాదేశ్, భారత్,నేపాల్,శ్రీలంక దేశాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈనెల 11,12వ తేదీల్లో జరిగిన సదస్సులో భారతీయ విద్యా విధానంలో ప్రాధాన్యత,సవాళ్లు,వాటిని అధిగమించడానికి ఉపాధ్యాయులు మెరుగ్గా గుణాత్మకంగా,సురక్షితంగా పనిచేయడానికి అనువైన కార్యక్రమాలు, విద్యార్థులు ప్రతిభావంతులుగా కావడానికి చేయాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.భారతదేశం నుండి పాల్గొన్న ఉపాధ్యాయులలో ఒకరుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గోలి పద్మ పాల్గొనడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సర్టిఫికెట్ల కోసం జనం తంటాలు..

నవతెలంగాణ-బొమ్మలరామరం

కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం జనం క్యూ కడుతున్నారు. బొమ్మలారామారం మండలం లోని తహసీల్దార్ కార్యాలయంలో పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో కార్యాలయం వెలుపల, బయట కిటకిటలాడింది. బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20 వరకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. దీంతో కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తసిల్దార్ కార్యాలయంలో జనం బారులు తీరారు.